

మిమిక్రీ కింగ్ పట్నం కుర్రాడు!

- టీవీ రంగంలో రాణిస్తున్న రాసూరి శ్రీనివాస్
- యాంకరింగ్, యాక్టింగ్, మిమిక్రీతో గుర్తింపు
- సినీ, రాజకీయ నాయకులను అనుకరించడంలో దిట్ట
- ఎంపీ రఘునందన్‌రావు వాయిస్‌కు లక్షల్లో వ్యూస్

7



నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టిన కుర్రాడు సమాజంలో తనకంటూ ఓ గుర్తింపు కావాలనే లక్ష్యంతో మిమిక్రీ నేర్చుకున్నాడు. దాన్నే వృత్తిగా మలుచుకొని టీవీ రంగంలో రాణిస్తున్నాడు. మిమిక్రీతో పాటు యాంకరింగ్, యాక్టింగ్ చేస్తూ క్రమంగా బుల్లితెరపై బిజీగా మారిన పట్నం కుర్రాడు రాసూరి శ్రీనివాస్‌పై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- ఆదిభట్ల/ కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి)

ప్రత్యేకంగా ఉండాలనే లక్ష్యంతోనే..

ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్టు భవిరి రవి కార్యక్రమాలు టీవీలో చూసి ఆయనకు ఏకలవ్య శిష్యునిగా మారిపోయా. ఆయనే స్ఫూర్తిగా మిమిక్రీపై ఆసక్తిని పెంచుకున్న. సామాజిక కోణంలో సందేశమిస్తూ హాస్యాన్ని పంచుతున్న. మనం చేసేపని ఏదైనా నలుగురిని నవ్వించగలగాలి అన్నదే నా ఆలోచన. ఉద్యమ సమయంలో వందల ప్రదర్శనలు ఇచ్చాను. ప్రజలను చైతన్య పరిచి ఉద్యమం వైపు నడిపించిన దాంట్లో నా పాత్ర సంతృప్తినిచ్చింది.

- రాసూరి శ్రీనివాస్



కౌలు రైతుకు ఏదీ భరోసా?

అసెంబ్లీ ఎన్నికల వేళ కౌలు రైతులకు పంట పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా దాని ఊసే ఎత్తడం లేదు. బ్యాంకుల నుంచి పంట రుణాలు ఇవ్వక, రైతు భరోసా అందక కౌలు రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. పంట పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక సతమతమవుతున్నారు. ఇన్ని కష్టాలు ఎదుర్కొంటున్నా కౌలు రైతుల గోడును గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సీజన్లు గడిచినా కౌలు రైతులకు మాత్రం రూపాయి సాయం అందలేదు.

- రైతు భరోసా అందక సతమతం
- పెరిగిన కౌలు ధరలతో ఇబ్బందులు
- అమలుకు నోచని కాంగ్రెస్ హామీ
- పంట పెట్టుబడి కోసం అప్పులు
- తడిసిమోపెడవుతున్న వడ్డీలు
- ఆర్థిక ఇబ్బందుల్లో కౌలు రైతులు

రంగారెడ్డి అర్బన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మూడు వేల మంది కౌలుదారులు ఉండగా.. అనధికారికంగా మరో 8 వేల మంది వరకు ఉంటారని అంచనా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా కౌలు రైతులకు భరోసా లేకుండా పోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కౌలు రైతులకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేసి ఎకరానికి రూ.7,500 చొప్పున ఏడాదికి

మిగతా 6వ పేజీలో...

పెరిగిన కౌలు ధరలు

రెండేళ్లుగా భూముల యజమానులు కౌలు ధరను అమాంతం పెంచేశారు. మాగాణి భూముల కౌలు ఎకరం రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు, పత్తి సాగు చేసే మెట్ట భూములకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు పెరిగింది. కూరగాయల పంటలు సాగు చేసే భూములకు ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు పెంచారు. కౌలు ధరలతో పాటు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. ట్రాక్టర్ దుక్కులు, కూలీల వేతనాలు కూడా ప్రతి ఏటా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులకు గిట్టుబాటు ధరలు దక్కక అప్పులపాలవుతున్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై

పోరాడాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య

యాచారం, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల మద్దతుతో పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.యాదయ్య అన్నారు. శనివారం తమ్మలోనిగూడ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ పాలకులు మతోన్మాదాన్ని పెంచిపోషిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, నాయకులు పి.అంజయ్య, విప్లవ్‌కుమార్, కె.జగన్, చందూనాయక్, ధావ్ నాయక్ తదితరులున్నారు.

బస్సు సర్వీసులు రద్దు..
ప్రయాణికుల తిప్పలు
కొవిడ్ సమయంలో నిలిపివేత.. ఏళ్లయినా పునరుద్ధరించని ఆర్టీసీ
5

బలమైన ఆర్థిక శక్తిగా భారత్
మెదక్ ఎంపీ రఘునందన్‌రావు
5

ఏడేళ్ల తర్వాత తెరుచుకున్న బడి
గౌరారం ప్రాథమిక పాఠశాలలో తరగతులు ప్రారంభం
5

వేర్వేరు ప్రమాదాల్లో రెండు లారీలు బోల్తా

- తప్పిన ప్రమాదం... స్తంభించిన ట్రాఫిక్
- మామిడి పండ్లకు ఎగబడిన జనం



హైవేపై ట్రాఫిక్ జామ్, ఇన్‌సెట్‌లో.. రోడ్డుకు అడ్డంగా బోల్తా పడిన లారీ

కొత్తూర్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కొత్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధి తిమ్మాపూర్ వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం డివైడర్‌ను ఢీకొని మామిడి పండ్ల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. కర్ణాటక నుంచి ఢిల్లీకి మామిడి పండ్ల లోడ్‌తో వస్తున్న లారీ అదుపు తప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో కొత్తూర్-హైదరాబాద్ మార్గంలో 3 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, కొత్తూర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, ఎస్ఐ సత్యశీలరెడ్డి ఘటన స్థలానికి చేరుకున్నారు. రోడ్డుకు అడ్డంగా పడిపోయిన లారీని ప్రొక్లెయినర్ సాయంతో పక్కకు తప్పించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఇదిలాఉండగా సందెట్లో సడేమియా అన్నట్లు లారీ నుంచి మామిడి పండ్లు రోడ్డు మీద పడడంతో స్థానికులు వాటి కోసం ఎగబడ్డారు. అలాగే షాద్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న మరో లారీ బైపాస్ రహదారి వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో కూడా ఎవరికీ గాయాలు కాలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప



ఆమనగల్లు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రాజీ మార్గమే రాజమార్గమని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప అన్నారు. జాతీయ లోక్ అదాలత్ పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవడానికి చక్కటి వేదిక అని ఆమె పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఆమనగల్లు , కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల మండలాల పోలీసు స్టేషన్ల పరిధిలో 152 కేసులు ఇరువర్గాల పరస్పర అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి కాటం స్వరూప మాట్లాడుతూ కోర్టుల చుట్టూ తిరిగి సమయం వృథా చేసుకోవద్దని, అలాగే ఆర్థిక భారం నుంచి బయట పడేందుకు లోక్ అదాలత్ చక్కని పరిష్కార మార్గమన్నారు. రాజీపడడం ద్వారా ఒకరు ఓడి పోయినట్లు ఒకరు గెలిచినట్లు కాదని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్, సీఐలు జానకిరామ్ రెడ్డి, గంగాధర్, వేణుగోపాల్, ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్, ఏపీపీ కార్తీక్, ఎస్ఐలు వెంకటేశ్, వరప్రసాద్, శ్రీకాంత్, సీతారామ్ రెడ్డి, న్యాయ వాదులు దుడ్డు అంజనేయులు, రామకృష్ణ, మధు, కొప్పు కృష్ణ, మల్లేశ్, శ్రీనివాస్, సూపరింటెండెంట్ మురళి, తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి అర్బన్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : సాంఘిక సంక్షేమ గురుకులాల్లో తాత్కాలిక పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జోన్-6 జోనల్ అధికారి కె.నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బాలుర, బాలికల పాఠశాలలు/కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీచేయనున్నట్లు చెప్పారు. పాఠశాల స్థాయిలో ఇంగ్లిష్, హిందీ, గణిత, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, సోషల్, లైబ్రేరియన్, హెల్త్ సూపర్‌వైజర్, ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్, కళాశాలకు సంబంధించి గణితం, బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ కామర్స్ సబ్జెక్టులను బోధించేందుకు ఆసక్తిగలవారు అప్లై చేసుకోవాలన్నారు. ఈనెల 19న ఉదయం 8 గంటల నుంచి రిజిస్ట్రేషన్, 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు (సరూర్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో (మెట్రో పిల్లర్ నెంబర్ 1570, నియర్ చైతన్యపురి మెట్రో) నిర్వహించే డెమో క్లాసులకు విద్యార్హత సర్టిఫికెట్లు, రెండు పాస్ ఫొటోలతో అభ్యర్థులు హాజరు కావాలని ఆమె కోరారు.

కాలువను కబ్జా చేస్తే చర్యలు

ఇరిగేషన్ డీఈఈ చెన్నకేశవరెడ్డి

ఆదిభట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): కాలువలు, చెరువులను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం డివిజన్ డీఈఈ చెన్నకేశవరెడ్డి హెచ్చరించారు. ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని కొంగరకలాన్ దాతర్ చెరువు కాలువను ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దాదాపు అర ఎకరం వరకు కబ్జా చేసి, అలుగును పూడ్చివేసినట్లు రైతులు నీళ్ల హరిబాబు, మహేందర్ డీఈఈకి ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం కాలువను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువు కాలువలో మట్టి పోసి ఆక్రమించారని డీఈఈ తెలిపారు. చెరువు ఆయకట్టను తొలగించి కాలువ స్వభావాన్ని మార్చి కొత్త కాల్వ తవ్విస్తున్నారని చెప్పారు. కాల్వ విస్తీర్ణం, పొడవు, వెడల్పు తెలియాలంటే రెవెన్యూ, ఇరిగేషన్ రికార్డులు చూసి, సర్వే చేయిస్తే ఎంత మేరకు కబ్జాకు గురైందో తెలుస్తుందన్నారు. పూర్తి స్థాయి విచారణకు సర్వేకు ఆదేశించాం. కాల్వను పూడ్చి కాల్వ కబ్జా వాస్తవమేనని తెలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



దాతర్ చెరువు కాలువను పరిశీలిస్తున్న డీఈఈ

‘గురుకులాల ప్రవేశ పరీక్షలు రద్దు చేయాలి’

పరిగి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూళ్లు, గురుకుల పాఠశాలలకు ప్రవేశ పరీక్షను రద్దు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లోని ప్రతిభ గల విద్యార్థులంతా ప్రవేశపరీక్షలతో మోడల్, గురుకుల పాఠశాలల్లోకి వెళ్లిపోతుండంతో మండల, జిల్లా పరిషత్ పాఠశాలలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఈ విధానంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోతుందన్నారు. ఉన్న విద్యార్థులకు ఎంత బాగా బోధించినా ఫలితాల్లో వెనుకబడాల్సి వస్తోందని తెలిపారు. కాబట్టి ప్రవేశ పరీక్షలు రద్దు చేసి లాటరీ విధానంలో విద్యార్థులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రైవేట్ స్కూళ్లలో పేదలకు విద్యనందించాలి

మహేశ్వరం, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ విద్యా సంస్థల్లోనూ సామాజిక న్యాయం పాటిస్తూ పేద విద్యార్థులకు ఉన్నత విద్యనందించే దిశగా విద్యాసంస్థలు ముం దుకుసాగాలని, పెద్ద విద్యాసంస్థల ఏర్పాటుతో తుక్కుగూడ ప్రాతం మరోగచ్చిబౌలిగా మారనుందని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తుక్కుగూడలో శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే గొప్ప వ్యక్తులుగా మారేందుకు ప్రతీ విద్యార్థి కృషి, పట్టుదలతో చదవాలన్నారు. ఆధునిక సౌకర్యాలు, సువిశాల ప్రాంగణంలో శ్లోకా స్కూల్ ఏర్పాటు అభినందనీయమన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు సాంకేతిక పరమైన విద్యనందిస్తూ తల్లిదండ్రుల మన్ననలు పొందాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యాపార ధోరణికే ప్రాధాన్యం ఇవ్వకుండా ప్రతీ తరగతిలో పేద విద్యార్థులను చేర్చుకొని దేశ భవిష్యత్తుకు ఊతం ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌కు, విమానాశ్రయానికి చేరువలో ఉన్న శ్లోకా స్కూల్ ప్రామాణిక విద్యాసంస్థగా ఎదగాలని ఆకాంక్షించా రు. కార్యక్రమంలో మెదక్ ఎంపీ ఎం.రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా, మాజీ ఎమ్మెల్యే కె.లక్ష్మారెడ్డి అందెల శ్రీరాములుయాదవ్, డి.భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, విద్యాసంస్థల చైర్మన్ బిట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ సంగమేశ్వర గుప్తా, డైరెక్టర్ టి.శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.



శ్లోకా స్కూల్‌ను ప్రారంభిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ రఘునందన్‌రావు

కేసుల సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్



చేవెళ్ల కోర్టులో మాట్లాడుతున్న సీనియర్ న్యాయమూర్తి దశరథ రామయ్య

చేవెళ్ల, జూన్14(ఆంధ్రజ్యోతి): కేసుల సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నామని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య అన్నారు. శనివారం చేవెళ్ల కోర్టులో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ.. ఈ లోక్ అదాలత్‌లో 1,271కేసులను పరిష్కరించి రూ.16.62లక్షల పరిహారం, చలానాలు ఇప్పించినట్లు తెలిపారు. ఆర్జీదారులు, కక్షిదారులు కలిసి రాజీకి వచ్చే కేసులను లోక్‌అదాలత్‌లో పరిష్కరిస్తామన్నారు. వీటిల్లో చాలా వరకు మద్యం తాగి వాహనాలు నడపడం, ఆర్టీఏ, ట్రాఫిక్ చలానా కేసులు ఎక్కువగా ఉంటాయన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులను తిరిగి హైకోర్టుల్లో అప్పీలు చేసుకునే అవకాశముంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది శ్యామ్‌కుమార్, రిటైర్డ్ జడ్జి లక్ష్మణ్, బార్‌అసోషియేషన్ ఉపాధ్యక్షులు జి.కృష్ణాగౌడ్, నర్సింలు, లీగల్ కౌన్సిలర్ కుమార్, చేవెళ్ల సీఐలు భూపాల్ శ్రీధర్, వెంకటేశం, ట్రాఫిక్ ఏఎస్సై చందర్‌నాయక్, కోర్టు అధికారులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో
నిర్మాణాల కూల్చివేత

షాబాద్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని, కూల్చివేతలతో పాటు చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని షాబాద్ తహసీల్దార్ అన్వర్ అన్నారు. జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్డీవో చంద్రకళ ఆదేశాల మేరకు శనివారం హైతాబాద్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. హైతాబాద్‌లో సర్వే నంబర్ 8లో 60ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. కొందరు ఆక్రమణదారులు హైతాబాద్ మెయిన్ రోడ్డు, నక్కలపల్లి రోడ్డులో 30గుంటల భూమిని ఆక్రమించి వ్యాపార సముదాయాలను నిర్మించారన్నారు. వాటిని కిరాయికి ఇచ్చి దండుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని ఎవరూ ఆక్రమించొద్దని హెచ్చరించారు. ఎక్కడైనా ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. 111జీవో పరిధి భూముల్లోనూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయమై ఎంపీడీవో, ఎంపీవోలకు సమాచారం ఇచ్చామని తెలిపారు. దీనిపై సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీచేస్తామని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా కేసులు నమోదు చేస్తామని అధికారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


కూల్చివేతలు చేపడుతున్న రెవెన్యూ అధికారులు




బాబా దర్గాపై చాదర్ కప్పుతున్న భక్తులు

జలాలుద్దీన్ ముల్తాన్ బాబా దర్గా ఉర్సు

శామీర్‌పేట, జూన్ 14(ఆంధ్రజ్యోతి): శామీర్‌పేటలోని జలాలుద్దీన్ ముల్తాన్ బాబా దర్గా ఉర్సు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఉత్సవాలకు వివిధ గ్రామాల ప్రజలు తరలివచ్చారు. దర్గాపై చాదర్ కప్పి మొక్కులు తీర్చుకున్నారు. హైదరాబాద్ మలక్‌పేట నుంచి ఊరేగింపుగా సంతాల్ వచ్చి చాదర్ కప్పారు. భక్తులకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి వరకు ఖవ్వాలి నిర్వహించారు. నిర్వహకుడు అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ.. నగరానికి చెందిన అఫ్జల్ అనే భక్తుడు దర్గా అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో మహ్మద్ హాజీ, ఇమామ్ ఇమ్తియాజ్ అహ్మద్, హజ్ కమిటీ సభ్యుడు మహ్మద్ ముజీబుద్దీన్, సమియొద్దీన్, షఫియొద్దీన్, ఇర్ఫాన్, నిస్సార్ అహ్మద్‌ఖాన్, నజీం, అహ్మద్ ఖాన్, అజ్మత్, ఉబెద్, షోయబ్, జానీ, ఆరిఫ్, చాంద్‌పాషా, సాజిద్, ఇలియాజ్, వెంకటేశ్, నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, ఖదీర్, సమీ, తదితరులు పాల్గొన్నారు.

కొంగరఖుర్దు భూ సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తా : కేఎల్లార్

మహేశ్వరం, జూన్ 14(ఆంధ్రజ్యోతి): తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల, కొంగరఖుర్దు (ఎ) సర్వే నంబర్ 73లో 43ఎకరాల అసైన్డ్ భూమిని రావిర్యాల దళితులు సాగుచేసుకుంటున్నారని, ఆ భూముల రైతులకు పరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని గ్రామస్తులు మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ భూములను 2009లో ప్రభుత్వం హౌసింగ్ బోర్డుకు కేటాయించగా భూముల స్వాధీనానికి బోర్డు యత్నిస్తోందని రైతులు శనివారం కేఎల్లార్‌కు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులకు పరిహారం ఇవ్వకుండా భూముల స్వాధీనంపై రాష్ట్ర ఐటీ, రెవెన్యూ మంత్రులతో చర్చించి న్యాయం జరిగేలా చేస్తానన్నారు. ఆయన హౌసింగ్ బోర్డు అధికారులు, ఆర్డీవో, తహసీల్దార్లతో ఫోన్లో సమస్యపై తెలుసుకున్నారు. వీలైనంత త్వరలో కొంగరఖుర్దు భూసమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి తగిన న్యాయం జరిగేలా శాయశక్తులా కృషిచేస్తానని రైతులకు కేఎల్లార్ హామీ ఇచ్చారు.


తమ భూ సమస్యలను లక్ష్మారెడ్డికి వివరిస్తున్న రావిర్యాల రైతులు

అనాథలకు ఉచిత విద్యనందించడం మహాద్భుతం

మొయినాబాద్ రూరల్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ఆనాథలైన పిల్లలను మంచి మార్గనిర్దేశకులుగా తీర్చిదిద్దేందుకు ఉచితంగా విద్యను అందించడం మహా అద్భుతమని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు సీఎస్.రంగరాజన్ అన్నారు. ఈ కార్యన్ని నిర్వహిస్తున్న లక్ష్యసాధన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసే వారికి చిలుకూరు వేంకటేశ్వరస్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. మొయినాబాద్ మునిసి పాలిటీ పరిధి చిలుకూరు సమీపంలో లక్ష్యసాధన ఫౌండేషన్ స్థాపించి 12ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల 12న జరిగే వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలని ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞారాజు శనివారం రంగరాజన్‌ను ఆహ్వానించారు. రంగరాజన్ మాట్లాడుతూ... అనాథ పిల్లలను చేరదీసి వారికి విద్యను అందించడం ఎంతో మంచి నిర్ణయమని కొనియాడారు. ఫౌండేషన్ వార్షికోత్సవాల్లో తాను తప్పకుండా పాల్గొంటానని రంగరాజన్ అన్నారని ప్రజ్ఞారాజు తెలిపారు.


చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకుడు రంగరాజన్‌ను ఆహ్వానిస్తున్న ఫౌండేషన్ నిర్వాహకుడు ప్రజ్ఞారాజ్

ఉద్యమాలతో నిరుపేదలకు న్యాయం

కొత్తూర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): వందేళ్లుగా సీపీఐ చేస్తున్న ప్రజా ఉద్యమాలతో నిరుపేదలు, కార్మికులకు న్యాయం జరుగుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య అన్నారు. కొత్తూర్‌లో నిర్వహించిన సీపీఐ మహాసభకు జంగయ్య హాజరై మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతోందని, దేశ వ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ లేకుంటే నిరుపేదలు అథోగతి పాలయ్యేవారన్నారు. నిరుపేదల శ్రమనుదోచుకుంటున్న పెట్టుబడిదారులు, భూస్వాముల విధానాలపై పార్టీ పోరాడుతోందన్నారు. పార్టీ నిరుపేదల పక్షానే నిల్చుంటుందన్నారు. దండకారణ్యంలో కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు పి.పర్వతాలు, మండల కార్యదర్శి షకీల్, సంజీవకుమార్, నాయకులు జంగయ్య, ఎల్లయ్య, అజ్మత్‌అలీ, దేవమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పాల్మాకుల జంగయ్య

ఐదేళ్ల తర్వాత తెరుచుకున్న గౌరారం పాఠశాల

- ప్రభుత్వ బడికే పిల్లలను పంపాలని తల్లిదండ్రుల తీర్మానం
- ఎంఈవో పాండు చొరవతో తరగతుల ప్రారంభం



పాఠశాల ప్రారంభంలో విద్యార్థులతో ఎంఈవో పాండు, శ్రీనివాసాచారి

ఆమనగల్లు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లేక మూతబడ్డ గౌరారం ప్రాథమిక పాఠశాల శనివారం పునఃప్రారంభమైంది. స్థానికుల సహకారం, ఎంఈవో పాండు చొరవతో తరగతులు ప్రారంభమయ్యాయి. గౌరారం పాఠశాలలో విద్యార్థుల్లేక ఐదేళ్ల క్రితం మూతబడింది. తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేట్‌కు పాఠశాలలకు పంపుతున్నారు. బడిబాటలో భాగంగా అధికారులు ఇంటింటికి తిరిగి విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలను పరిరక్షించుకోవాలని ఈ నెల 9న గ్రామ సభ నిర్వహించారు. కలెక్టర్ నారాయణరెడ్డి, డీఈవో సుశీందర్‌రావు ఆదేశానుసారం 15మంది విద్యార్థులను పాఠశాలలో అడ్మిషన్ చేయించారు. శెట్టిపల్లిలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాసాచారిని గౌరారం స్కూల్ డిప్యూట్ చేశారు. ఎంఈవో పాండు తరగతులను, పాఠశాల పరిసరాలను, గదులను శుభ్రం చేయించి పునః ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఈవోతో చర్చించి మరో ఉపాధ్యాయుని నియామకానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన నాయకులు

మర్పల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం దామస్తాపూర్‌నకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎంపీ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతీ పేద మహిళలకు 2,500 ఇస్తామని ఓట్లు దండుకొని మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జైహింద్‌రెడ్డి, శాంతి కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



మంత్రి శ్రీనివాస్‌రెడ్డితో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, నాయకులు

చేవెళ్ల, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని, సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరని వేర్వేరుగా సన్మానించారు. కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బల్వంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

పీసీసీ చీఫ్‌ను కలిసిన నాయకులు



మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన ప్రసన్నకుమార్‌శర్మ మండల నాయకులు

మంచాల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మంచాలకు చెందిన ప్రసన్న కుమార్‌శర్మకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి వచ్చిన నేపథ్యంలో శనివారం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పీసీసీ చీఫ్‌ను శాలువాతో సత్కరించి తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎం.వెంకటేశ్‌యాదవ్, సత్తయ్య తదితరులు ఉన్నారు.

పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

వికారాబాద్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ-2023 రిపోర్టును వెంటనే అమలుచేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. 2023 జూలై నుంచి రాష్ట్ర ప్రభుత్వం పీఆర్‌సీ ఇవ్వకుండా డీఏలతో సరిపెట్టడం సరికాదన్నారు. 2023 జూలై నుంచి డీఏలతో పీఆర్‌సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య బాగా పడిపోతోందని, సర్కారు స్కూళ్లలో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో నర్సింగ్ తరగతులను ప్రారంభించాలని, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాములు, ఉపాధ్యక్షులు నర్సిములు, జమున, కోశాధికారి మోహిస్ ఖాన్, నాయకులు బాబురావు, పవన్‌కుమార్, కృష్ణవేణి, సలీం,ముత్యప్ప,శివరాజ్, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో జాతీయ లోక్ అదాలత్

షాద్‌నగర్ అర్బన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ శనివారం ముగిసింది. న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి.అంజనేయులు, సినియర్ సివిల్ జడ్జి స్వాతిరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి లోక్ అదాలత్‌లో తీర్పులను చెప్పారు. 656 డ్రంకెన్ డ్రైవ్ కేసులకు రూ.11.78లక్షల జరిమానా విధించారు. 259 క్రిమినల్ కేసులు, రెండు సివిల్, రెండు బ్యాంకు కేసులను పరిష్కరించి 5.98లక్షల జరిమానాలు విధించారు. లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించిన న్యాయవాదులను, సిబ్బందిని జడ్జి అభినందించారు.



లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్న జడ్జి స్వాతిరెడ్డి

తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): వినూత్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో దేశం తెలంగాణ వైపు చూస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఆమనగల్లు, కడ్తాల మండలాల్లో శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరితగతిన నిర్మించుకోవాలని లబ్ధి దారులకు సూచించారు. ఆమనగల్లు మండలం పోలెపల్లికి చెందిన కె.శ్రీనుకు మంజూరైన రూ.33వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ జిల్లా నాయకుడు దారెడ్డి అంజన్‌రెడ్డి, మండ్లీ రాములుతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజారంజక పాలన ఓర్వలేకనే విపక్షాలు విషప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. పేదలు ఆర్థికంగా బలపడి రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే స్వార్థ శక్తులు ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలు సాగిస్తూ ప్రగతి నిరోధకంగా మారాయన్నారు. 18 నెలల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం గణనీయమైన ప్రగతి సాధించిందని చెప్పారు. రూ.600కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మెరుగైన విద్యుత్ సరఫరాకు కొత్తగా 8సబ్ స్టేషన్లు, 650ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రూ.200కోట్లతో ఖానాపూర్‌లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తాళ్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు జగన్, కాలె మల్లయ్య, వస్పుల మానయ్య, సుమన్, సూదిని కొండల్‌రెడ్డి, బాబ, విజయ్‌రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

దుక్కిలో కొంగల వేట!

శుక్రవారం రాత్రి వర్షం కురియడంతో రైతులు దుక్కులు దున్నుకుంటున్నారు. చిన్నతూండ్లలో రైతు ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా కొంగలు గుంపులుగా చేరి పురుగులను ఏరుకుతిన్నాయి. కొంగల గుంపు ట్రాక్టర్ ముందూ, వెనక పురుగులను ఏరుకున్నాయి. కొంగల గుంపు ట్రాక్టర్‌ముందు కూడా వాలడంతో ఒక్కోసారి ట్రాక్టర్ ఆపి అవి వెళ్లాక నడుపుతుండడం దారిన వచ్చిపోయే వారు వింతగా చూస్తుండిపోయారు.

- యాచారం, జూన్ 14(ఆంధ్రజ్యోతి)



దుక్కిలో పురుగులను ఏరుకుంటున్న కొంగలు

బస్సు సర్వీసుల రద్దుతో ...
ప్రయాణికుల తిప్పలు

- కోవిడ్ సమయంలో పలు గ్రామీణ రూట్లలో బస్సుల నిలిపివేత
- ఏళ్లయినా పునరుద్ధరించని ఆర్టీసీ



మేడిపల్లిలో బస్సు ఎక్కేందుకు పోటీపడుతున్న మహిళలు

యాచారం, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కరోనా కాలం తర్వాత మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సులు బంద్రై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు ఇష్టానుసారం బస్సులు నడుపుతుండడంతో విద్యార్థులు, ప్రయాణికులు యాతన పడుతున్నారు. బస్సులు ఎప్పుడొస్తాయో తెలియక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఉదయం పూట కొత్తపల్లి, తక్కళ్లపల్లి, యాచారం మీదుగా ఇబ్రహీంపట్నం వరకు.. తాటిపర్తి, నానక్‌నగర్, మేడిపల్లి గ్రామాల మీదుగా ఇబ్రహీంపట్నం వరకు బస్సులు నడవక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆమనగల్లు నుంచి పల్లెచెల్కతండా మీదుగా మేడిపల్లి నుంచి మాల్ వరకు ఉదయం, సాయంత్రం బస్సు నడిచేది. ఇప్పుడాసర్వీసు రద్దైంది. మంతన్ గౌరెల్లి-మాల్ మీదుగా ఇబ్రహీంపట్నం వరకు నడిచే బస్సునూ రద్దుచేశారు. ఇబ్రహీంపట్నం నుంచి యాచారం మీదుగా కందుకూరు వరకు నడిచే మూడు షటిల్ బస్సులను అధికారులు రద్దు చేయడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. బస్సుల్లేక ఆటోల డ్రైవర్లు చార్జీలు భారీ గా పెంచారని ప్రయాణికులు చెబుతున్నారు. గతంలో ఇబ్రహీంపట్నం నుంచి యాచారం మీదుగా కడ్తాల వరకు రెండు బస్సులు నడిచేవి. ఇప్పుడు ఒకే బస్సు నడుస్తోంది. అదీ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియడం లేదు. ఇబ్రహీంపట్నం నుంచి ఆకులమైలారం వరకు నడిచే మూడు బస్సుల్లో నేడు ఒకటికి తగ్గింది. హైదరాబాద్ నుంచి చంద్రాయణగుట్ట, తుక్కుగూడ, రాచలూరు మీదుగా ఆకులమైలారానికి తిరిగే మరో బస్సునూ డిపో అధికారులు రద్దు చేశారు. చార్మినార్ నుంచి కందుకూరు, మీర్‌ఖాన్‌పేట గ్రామాల మీదుగా యాచారం వరకు తిరిగే రెండు బస్సులను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు, రైతు లు, ఆటోల్లో వెళ్తున్నారు. రైతులు పంట ఉత్పత్తులను డీసీఎంలలో సరకులను నగరానికి చేరవేస్తున్నారు.

మొత్తం 45 సర్వీసుల రద్దుతో తిప్పలు

ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో అధికారులు వివిధ రూట్లలో 45బస్సు సర్వీసులను రద్దుచేయడంతో మండల ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. మాల్ నుంచి హైదరాబాద్ ఐఎస్‌సదన్ వరకు రెండు షటిల్ బస్సులు నడపాలని ప్రయాణికులు, ప్రజాప్రతినిధులు కోరినా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇబ్రహీంపట్నం డీఎంకు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రాలిచ్చినా ఫలితం లేదు. ఇప్పుడు ఆ గ్రామాలకు నడుస్తున్న నైట్‌హాల్ట్ సర్వీసులను సైతం రద్దు చేసేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులు యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

విద్యార్థులకూ తిప్పలే...

ఇబ్రహీంపట్నం నుంచి పల్లెచెల్కతండా నుంచి యాచారం వరకు, తిరిగి సాయంత్రం నాలుగున్నర గంటలకు యాచారం నుంచి పల్లెచెల్కతండా వరకు గతంలో బస్సులు నడిచేవి. ఇబ్రహీంపట్నం నుంచి యాచారం మీదుగా మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి వరకు ఉదయం 9గంటలకు, తిరిగి సాయంత్రం బస్సులు నడిచేవి. కరోనా నుంచి గ్రామాలకు నడిచే బస్సులను రద్దుచేశారు. స్కూళ్లు తెరిచిన నేపథ్యంలో గ్రామీణ సర్వీసులను పునరుద్ధరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. సమస్యపై ఇబ్రహీంపట్నం డీఎం వెంకటనర్సప్పను స్పందన కోరగా ప్రతి గ్రామానికి బస్సులు నడిపి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సమయానికి బస్సులు నడపాలి



పాఠశాలలు తెరిచిన సందర్భంగా విద్యార్థుల కోసం గ్రామాలకు ఉదయం, సాయంత్రం వేళ బస్సులు నడిపేందుకు ఇబ్రహీంపట్నం డిపో అధికారులు చర్యలు తీసుకోవాలి. పల్లెచెల్కతండా, తాటిపర్తి, కుర్మిద్ద, యాచారం నుంచి కందుకూరు మండల కేంద్రం వరకు బస్సులు నడపాలి. మాల్ నుంచి ఇబ్రహీంపట్నం మధ్య నిరంతరం షటిల్స్ నడపాలి.

- ఎ.నర్సింహ, సీపీఎం నాయకుడు

మిమిక్రీ కింగ్
పట్నం కుర్రాడు!

- టీవీ రంగంలో రాణిస్తున్న రాసూరి శ్రీనివాస్
- యాంకరింగ్, యాక్టింగ్, మిమిక్రీలతో గుర్తింపు
- సినీ, రాజకీయ నాయకుల అనుకరణలో దిట్ట



ఓ చానల్ ప్రోగ్రాంలో మాట్లాడుతున్న శ్రీనివాస్(ఫైల్)

ఆదిభట్ల/కందుకూరు,జూన్14(ఆంధ్రజ్యోతి): కందుకూరు మండలం కొలన్‌గూడకు చెందిన రాసూరి నర్సింహ-శంకరమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు. వారిలో పెద్ద కొడుకు శ్రీనివాస్. చదువుకునే వయసులోనే ఉపాధ్యాయుల మాటలను అనుకరిస్తూ మిమిక్రీపై ఆసక్తి పెంచుకున్నాడు. చదువుకుంటూనే చిన్న చిన్న స్టేజీ ప్రోగ్రాంలు చేస్తుండేవాడు. మిమిక్రీపై ఉన్న ఆసక్తితో డిగ్రీ మొదటి సంవత్సరం చేస్తూనే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మిమిక్రీలో డిప్లొమా చేశాడు. ఓ టీవీ న్యూస్ చానల్‌లో హాస్యం జోడించి సెటైరికల్ ప్రోగ్రాంలో వాయిస్ ఓవర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. దీనికి శ్రీనివాస్ సెలక్ట్ అయ్యాడు. సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ వాయిస్‌తో ఉండే ఈ కార్యక్రమం అప్పట్లో ప్రజాదరణ పొందింది. అంతే కాకుండా మరో చానల్‌లో కేసీఆర్, వైఎస్ జగన్‌ను ఇమిటేట్ చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే వివిధ టీవీ చానళ్లలో లైవ్‌ప్రోగ్రాంలు, స్పెషల్ ఈవెంట్లకు యాంకరింగ్‌లు చేస్తూ బుల్లితెరపై ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని బిజీగా మారాడు.

మూస ధోరణులకు భిన్నంగా ...

మిమిక్రీ ఆర్టిస్టులు సాధారణంగా పాతతరం నటుల, రాజకీయ నాయకుల గొంతును అనుకరిస్తుంటారు. శ్రీనివాస్ మాత్రం ఈ మూసధోరణికి భిన్నంగా సినీ, రాజకీయ నాయకుల మాటలను అవలీలగా అనుకరిస్తారు. సినీ నటుల్లో నాటితరం ఎన్టీఆర్, ఏఎన్నార్, బాలకృష్ణ, చిరంజీవి, నాగార్జున, పవన్‌కల్యాణ్, శ్రీహరి, రవితేజ, ప్రభాస్, జీవిత, రాజశేఖర్, ప్రకాశ్‌రాజ్... కమేడియన్లు బ్రహ్మానందం, బాబుమోహన్, చిదంబరం, కొండవలస, ధర్మవరం సుబ్రహ్మణ్యం, రాజకీయ నాయకులు వైఎస్సార్, చంద్రబాబు, రోశయ్య, కేసీఆర్, వైఎస్ జగన్, షర్మిల, లక్ష్మీపార్వతి, బొత్స సత్యనారాయణ, వీహెచ్.హన్మంత్‌రావు, ఎం. సత్యనారాయణ, జి.కిషన్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం లాంటి వారితో పాటు ఇంకా ఎన్నో గొంతులను అవలీలగా అనుకరిస్తూ హాస్యం పండిస్తారు.

సమాజ చైతన్యమే లక్ష్యంగా

చిన్నతనం నుంచి చిత్ర కథలు రాయడం అలవాటు ఉండేది. మిమిక్రీ తోపాటు సమాజంలోని అసమానతలపై లఘు చిత్రాలు తీయాలనే ఆలోచన వచ్చిందే తడవుగా ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. కథ, దర్శకత్వం నిర్వహిస్తూ సొంతంగా లఘు చిత్రాలు తీశారు. బాల్యం నుంచి సామాజిక సేవా భావం ఉండటంతో నేటి అనేక సామాజిక రుగ్మతలను తన కోణంలో చూపించాలనే తపనతో లఘు చిత్రాలను ఆవిష్కరించారు. సామాజిక విషయాలే ఇతివృత్తంగా కథలల్లి సజీవంగా కళ్ల ముందు ఉంచుతూ తనకంటూ ప్రత్యేకతను నిరూపించుకుంటున్నాడు. నేడు విద్యార్థులను, యువకులను ప్రభావితం చేస్తున్న సామాజిక మాధ్యమాల వల్ల జరిగే అనర్థాలపై సందేశాత్మక అంశాలను జోడించి తీసిన ఫేక్‌బుక్ లఘు చిత్రం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

బలమైన ఆర్థిక శక్తిగా భారత్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, పాల్గొన్న బీజేపీ జిల్లా నాయకులు

షాద్‌నగర్ అర్బన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): పేదల కష్టాలు తెలిసిన ప్రధాని నరేంద్రమోదీ కృషిఫలితంగా ప్రపంచంలో భారత్ నాల్గో అతి పెద్ద ఆర్థిక శక్తి సాధించిన దేశంగా ఎదిగిందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బీజేపీ 11ఏళ్ల పాలనపై శనివారం షాద్‌నగర్‌లోని ఓ కాంప్లెక్స్‌లో సమావేశం నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి రఘునందన్‌రావు విలేకరులతో మాట్లాడారు. దేశ స్థితిగతులు తెలిసిన వ్యక్తిగా రాజకీయాల్లోకి అడుగిడిన నరేంద్ర మోదీ ప్రధానిగా పదకొండేళ్లలో ఎంతో అభివృద్ధి సాధించి, దేశాన్ని ప్రపంచంలో అగ్రదేశాల సరసన చేర్చారన్నారు. ప్రపంచ దేశాలు ఉలిక్కిపడేలా దేశ రక్షణ రంగాన్ని పటి ష్టం చేశారన్నారు. తీవ్రవాదాన్ని అణచేస్తూ, ఆపరేషన్ సిందూర్ చేపట్టి టెర్రరిస్టులను ఏరివేశారని తెలిపారు. ఇద్దరు ఆడపడుచులు ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతంగా పూర్తిచేస్తే కాంగ్రెస్ కూటమి నాయకులు అవహేళనగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ పల్లెలో పచ్చదనం, పారిశుద్ధ్యం లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఇంటింటికి మరుగుదొడ్డి, ప్రతీ వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం చేశామని చెప్పారు. పేదలకు ఉచిత బియ్యం పంపిణీ కేంద్ర ప్రభుత్వ పథకమే అని తెలిపారు. దేశంలో హైవేల అభివృద్ధి, రైల్వే స్టేషన్లు, లైన్ల ఆధునికీకరణను పూర్తి చేస్తోందని అన్నారు. పాలమూరు ఎంపీగా గెలిపిస్తే పాలమూరు-రంగారెడ్డి లిఫ్టును కుర్చీ వేసుకొని పూర్తి చేయిస్తానని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పట్టించుకోలేదని, అదే బాటలో నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం నడుస్తున్నారని ఆరోపించారు. దక్షిణ తెలంగాణను అభివృద్ధి చేయకుండా రేవంత్‌రెడ్డిని ఎవరైనా అడ్డుకుంటున్నారా? అని ఎంపీ ప్రశ్నించారు. ఆయన పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తే రైతులు హర్షిస్తారన్నారు. దేశాన్ని అభివృద్ధి చేస్తున్న బీజేపీని రాష్ట్ర ప్రజలు ఆదరించాలని రఘునందన్‌రావు కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్‌గౌడ్ అధ్యక్షతన సమావేశంలో ముఖ్య నాయకులు ప్రేమ్‌రాజ్, అంజన్‌కుమార్‌గౌడ్, నర్సింహారెడ్డి, రత్నం, మల్లారెడ్డి, బి.ప్రతాప్, శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్‌గౌడ్, వెంకటేశ్ ఎగుప్తా, భూపాలచారి, టి.విజయ్‌కుమార్, కందూరి మనోహర్‌రెడ్డి, అశోక్, హరిభూషన్, చెట్ల వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గద్దె దింపడమే లక్ష్యం

కొత్తూర్: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దింపడం కోసం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్ పిలుపునిచ్చారు. బీజేపీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నేరవేర్చడం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అందె బాబయ్య, ఎన్.శ్రీవర్ధన్‌రెడ్డి, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, అశోక్‌గౌడ్, ఎస్టీ సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మోహన్‌సింగ్, ప్రతాప్‌రెడ్డి, రఘుపతి రెడ్డి, మాణిక్యం, నర్సింహ, రమేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్

మెయిన్ రోడ్డును విస్తరిస్తే నష్టపోతాం



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసిన మెయిన్ రోడ్డు దుకాణాల వ్యాపారులు

షాద్‌నగర్ అర్బన్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్ ప్రకారం షాద్‌నగర్‌లో మెయిన్ రోడ్డును విస్తరిస్తే తీవ్రంగా నష్టపోతామని వ్యాపారులు ఎమ్మెల్యే శంకర్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. చౌరస్తా నుంచి రైల్వే స్టేషన్ వరకు ఉన్న హెచ్‌ఎండీఏ ప్లాన్ ప్రకారం విస్తరించాలని రోడ్డుకు ఇరు వైపులా 75ఫీట్ల వరకు మార్కింగ్ చేశారు. శనివారం వ్యాపారులు శనివారం ఎమ్మెల్యేను కలిసి ఆవేదనను వ్యక్తం చేశారు. 75ఫీట్లు విస్తరిస్తే కొందరి దుకాణాలు పూర్తి పోతాయని అన్నారు. అభివృద్ధికి మీరంతా సహకరించాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం కాకుండా ఎన్ని ఫీట్లు తీయాలో చెప్పాలని ఎమ్మెల్యే కోరారు. రోడ్డును విస్తరిస్తేనే భవిష్యత్తు ఉంటుందని, రోడ్డు ఇరుగ్గా వ్యాపారాలూ కష్టమే అన్నారు. ఇలాంటి అవకాశం మళ్లీ రాదన్నారు. వ్యాపారులతా సమావేశమై ఎన్ని ఫీట్లు అయితే బాగుంటుందో నిర్ణయించి, చెప్పాలని ఎమ్మెల్యే శంకర్ వారిని కోరారు. అయితే తగిన నిర్ణయం తీసుకోవడానికి ఆదివారం సాయంత్రం మెయిన్ రోడ్డు వ్యాపారులు సమావేశం కాబోతున్నారు.

పేదల సంక్షేమాన్ని ఓర్వలేని బీఆర్‌ఎస్



చరికొండలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో బీఆర్‌ఎస్ నాయకులు ప్రజలను మోసగించారే తప్ప పేదలకు ఒక్క ఇల్లూ మంజూరు చేయలేదని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మార్కెట్ వైస్‌చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పేదల సంక్షేమాన్ని బీఆర్‌ఎస్ నాయకులు ఓర్వ లేక కుట్ర రాజకీయాలు, విష ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. చరికొండలో శనివారం నాయకులు పర్యటించి లబ్ధిదారులకు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో మంజూరు పత్రాలను అందజేశారు. అర్హులందరికి ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, నాయకులు మహేందర్, జహంగీర్‌అలీ, జవహర్‌లాల్ నాయక్, శంకర్, మధుగౌడ్, హీరాసింగ్, రాజేశ్, నరేశ్, శ్రీను, శ్రీకాంత్, భరత్‌కుమార్, రమేశ్, మహేశ్, సేవ్య, లక్ష్మణ్, రామకృష్ణ, సందీప్, కిషన్, లక్‌పతి పాల్గొన్నారు.

సాంకేతిక రంగంలో
నిరంతరం పరిశోధన జరగాలి

ఆదిభట్ల, జూన్ 14(ఆంధ్రజ్యోతి): బీటెక్ పూర్తయిన విద్యార్థులు అంతటితో ఆగకుండా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను నిరంతరం గమనిస్తూ పరిశోధనలు చేయాలని భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మాజీ కార్యదర్శి అజయ్‌ప్రకాశ్ సహాని అన్నారు. శనివారం మంగల్‌పల్లిలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో 21వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్ని మాట్లాడారు. 1990 నుంచి సాంకేతిక రంగంలో కొత్తఅధ్యాయం మొదలైందన్నారు. టెక్నాలజీలో మార్పులొస్తున్నాయని, వాటి దిశగా పరిశోధనలు చేయాలన్నారు. తెలంగాణలో సీవీఆర్ కాలేజీ మెరుగైన విద్య, వసతి సౌకర్యాలు సమకూరుస్తున్నందునే విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత సాధిస్తూ పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. కాలేజీ చైర్మన్ డాక్టర్ రాఘవ వి.చెరబుడ్డి మాట్లాడుతూ.. 2021లో చేరిన విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ పొందడంలో రికార్డ్‌ను నెలకొల్పారని, ప్రఖ్యాత కంపెనీల్లో యేటా రూ.70లక్షల వేతన ప్యాకేజీతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. సంవత్సరానికి రూ.75లక్షలు వేతనం సంపాదించిన వికాస్‌రుషిని కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, అకడమిక్ డీన్లు డాక్టర్ నయనతార, కె.లాల్‌కిషోర్, ఎంవీ.శేషగిరిరావు వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న అజయ్ ప్రకాశ్ ◄

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం


మాట్లాడుతున్న జంగయ్య

చౌదరిగూడ, జూన్ 14(ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తి విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. శనివారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం చేలాగెడ్డిగూడలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు పర్చడంలో విఫలమైందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారు ఇళ్లు కూల్చుకొని గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు మంజూరు కాలేదో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. అనంతరం సీపీఐ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా లింగంతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. నాయకులు వెంకటేష్, రాజు, జంగయ్య, చంద్రయ్య, రమేష్, మల్లయ్య, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలను పూడ్చాలి

● సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి


హైదరాబాద్-బీజాపూర్ రోడ్డుపై గుంతను పరిశీలిస్తున్న నాయకులు

చేవెళ్ల, జూన్ 14(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, అధికారులు, చేవెళ్ల ప్రాంత ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె. రామస్వామి మండిపడ్డారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై ఏర్పడిన ప్రమాదకర పెద్దగుంతను సీపీఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పట్టణం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతల మూలంగా ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా ఎన్‌హెచ్, ఆర్‌అండ్‌బీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేవెళ్ల మీదుగా వికారాబాద్, తాండూర్, పరిగి ప్రాంతాల ప్రజలు, వాహనదారులు, రైతులు, ఇతర వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్ర యాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒ. క్క వర్షానికే ఇంతపెద్ద గుంత పడితే ఇకపై కు రిసే వర్షాలకు ఎన్ని గుంతలు ఏర్పడతాయోనని అన్నారు. నిత్యం రాపోకలు సాగించే ఎమ్మెల్యే యాదయ్యకు గుంతలు కన్పించకపోవ డం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధు లు గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. సీ నియర్ నాయకులు ప్రభులింగం, మండల కార్య దర్శి సత్తిరెడ్డి, మక్బుల్, సత్యనారాయణ, మంజుల, లలిత, పెంటయ్య యాదగిరి తదితరులున్నారు.

'రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోవాలి

ఆమనగల్లు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రైతుభరోసా పథకం 2025-26 వానాకాలం పంట పెట్టుబడి సాయానికి ఈనెల 5వ తేదీ వరకు కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు మండల వ్యవసాయ శాఖ అధికారి పి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఇదివరకు రైతు భరోసా వర్తించే రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొత్తగా పాసుబుక్‌ పొందిన రైతులు మాత్రమే తహసీల్దార్‌ డిజిటల్‌ సంతకం చేసిన కాపీ, ఆధార్‌కార్డు, బ్యాంక్‌ అకౌంట్‌ పాస్‌బుక్‌ జిరాక్స్‌ లను జతపరిచి రైతు భరోసా ఫామ్‌ నింపి వ్యవసాయ విస్తరణాధికారులకు ఈనెల 18 వరకు దరఖాస్తు చేసుకోవాలని శ్రీనివాస్‌ గౌడ్‌ పేర్కొన్నారు.

గర్భిణులకు మెడికల్‌ కిట్ల పంపిణీ

తలకొండపల్లి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చంద్రధనలో శనివారం గర్భిణులకు మెడికల్‌ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పల చారిటబుల్‌ ట్రస్ట్‌ ద్వారా ట్రస్ట్‌ ఛైర్మన్, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ కిట్లను సమకూర్చారు. గ్రామంలోని గర్భిణులకు ట్రస్ట్‌ సభ్యులు, బీఆర్‌ఎస్‌ నాయకులు మెడికల్‌ కిట్లను పంపిణీ చేశారు. సొల్లు సుదర్శన్, రాములు, జంగయ్య, చెన్నయ్య, శేఖర్‌యాదవ్, మల్లేశ్, శ్యామ్‌సుందర్‌ రెడ్డి, అశోక్, వైద్యసిబ్బంది, ఆశాలున్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న చేవెళ్ల స్వామి

షాబాద్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): గ్రామీణప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు చేవెళ్ల స్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో మైక్రోసాఫ్ట్‌ సహకారంతో యునైటెడ్‌ వేఫ్‌ హైదరాబాద్, చందనవెల్లి వీడీసీ ఆధ్వర్యంలో ఆరు సంవత్సరాల పిల్లలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలో అలోచన, జ్ఞాపకశక్తి, భాషా సమస్య పరిష్కార నైపుణ్యాలను తెలుసుకోవడానికి స్క్రీనింగ్‌ చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 60 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించామన్నారు. డాక్టర్లు శ్రవణ్‌కుమార్, శ్రీదేవి, యస్వంత్, సుబ్బారావు, గ్రామ వీడీసీ సభ్యులు శ్రీకాంత్, వెంకటేష్, యునైటెడ్‌ వేఫ్‌ సంస్థ ప్రతినిధులు మహేశ్వరి, లక్ష్మీనారాయణ, రవితేజ, సద్దాం హుస్సేన్, హేమంత్‌కుమార్, శ్రీనివాసులు, పవన్‌కుమార్‌ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


నియామక పత్రం ఇస్తున్న వెంకటేష్‌గౌడ్

కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి యూత్‌ కాంగ్రెస్‌ కార్యకర్తలు మ రింత ఉత్సాహంగా పని చేయాలని మండలాధ్యక్షుడు ఎస్‌.వెంకటేష్‌గౌడ్‌ కోరారు. శనివారం బాచుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సేహెచ్‌ కృష్ణ ఆధ్వర్యంలో ఆ గ్రామ యూత్‌ కాంగ్రెస్‌ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.సుదర్శ్, ఉపాధ్యక్షులుగా దేవేందర్‌గౌడ్, కె.మహేష్, ప్రధాన కార్యదర్శిగా పి.భాస్కర్, సోషల్‌మీడియా ఇన్‌ఛార్జిగా కె.నరేందర్‌లను ఎన్నుకున్నారు. జగదీశ్, కె.వెంకటేష్, కె.రాజశేఖర్, కె.యాదగిరిరెడ్డి, ఎం.విజయ్, నవీన్‌గౌడ్, ఎ.మాధవ, రాములు, పవార్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం, హరీష్‌గౌడ్, కె.శ్రీశైలం పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

మొయినాబాద్‌ రూరల్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి రాజకీయాల్లోకి రావాలని, ఎన్నికల్లో పోటీ చేసి సమాజాభివృద్ధికి పాటుపడాలని బీజేవైఎం మొయినాబాద్‌ మండల నాయకుడు విజయగౌడ్‌ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు రాజకీయాలు భ్రష్టుపట్టాయని, అభివృద్ధిపై ఎవరూ ఆలోచన చేయడం లేదని, యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం


చేవెళ్ల : ఎన్కెపల్లిలో మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

చేవెళ్ల, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్‌ రత్నం అన్నారు. బీజేపీ పిలుపు మేరకు తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా శనివారం చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కెపల్లిలో మొక్కలు నాటారు. రత్నం మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించుకుంటేనే వాతావరణం అనుకూలంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్‌ నాయకులు కంజర్ల ప్రకాశ్, చేవెళ్ల మండలాధ్యక్షుడు శ్రీకాంత్, పట్టణాధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా యువ నాయకుడు డాక్టర్‌ మల్లారి వైభవరెడ్డి, నాయకులు కృష్ణ, శ్రీనివాస్, కరుణాకర్, కుమార్, మాణిక్యం, మహేందర్‌రెడ్డి, శివకుమార్, రాజు, అంజనేయులు, ప్రవీణ్, ఉమాశంకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మొయినాబాద్‌ రూరల్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని బీజేపీ మండల సీనియర్‌ నాయకుడు షాబాద్‌ కిషన్‌ పిలుపునిచ్చారు. మొయినాబాద్‌ పురపాలక పరిధిలోని హిమాయత్‌నగర్‌లో బీజేపీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో మొయినాబాద్‌ మున్సిపల్, రూరల్‌ అధ్యక్షులు మధుసూదన్‌ శ్రీకాంత్, దారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అప్పోజిగూడ మాజీ సర్పంచ్‌ రాజు, శ్రీరాములు ముదిరాజ్, శాంతి యువజన సంఘం అధ్యక్షుడు బుర్రకాయల నరేష్, ప్రశాంత్‌ గౌడ్, జల్లెల రవి, నూనె మురళి, రాజు, తదితరులున్నారు. అలాగే చిలుకూరు, ఎన్కేపల్లి గ్రామాల్లో కూడా మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ కుటుంబానికి ఆర్థిక సాయం


విజయ్‌ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న డీసీపీ రాజేశ్

శంషాబాద్‌ రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్‌ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విజయ్‌ మే 24న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శనివారం విజయ్‌ కుటుంబానికి శంషాబాద్‌ జోన్‌ పోలీసు సిబ్బంది రూ.15 లక్షలు జమచేసి డీసీపీ రాజేశ్‌ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్‌ ఏడీఎ డీసీపీ పూర్ణచంద్ర, ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్, పాట్‌నగర్‌ ఏసీపీ లక్ష్మీనారాయణ, శంషాబాద్‌ ఇన్‌స్పెక్టర్‌ కె.నరేందర్‌రెడ్డి, ఆర్‌జీఐఏ ఇన్‌స్పెక్టర్‌ బాల్‌రాజ్, ఆర్‌జీఐఏ ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్‌ ప్రమోద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఇద్దరు బైక్‌ దొంగల అరెస్టు

● 11 ద్విచక్ర వాహనాల స్వాధీనం

శంకర్‌పల్లి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): బైక్‌ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను శంకర్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 11 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు. నార్సింగ్‌ ఏసీపీ రమణగౌడ్, శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌ గౌడ్‌తో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. శంకర్‌పల్లి పరిసర ప్రాంతాల్లో కొన్ని రోజులుగా జరుగుతున్న వరుస బైక్‌ దొంగతనాల నేపథ్యంలో జటిలమ పోలీసులు టీమ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో శంకర్‌పల్లి డబుల్‌బెడ్‌ రూమ్‌లలో నివాసం ఉండే బొగ్గుల శ్రీనివాస్‌ను చెందిన 8 బైకులను తనిఖీ చేశామని తెలిపారు. బైకుల నెంబర్లకు చాసిస్‌ నెంబర్లకు తేడా ఉండటంతో ప్రశ్నించామని వివరించారు. అయితే, శ్రీనివాస్‌ గత నాలుగు నెలలుగా మెహిదీపట్నం, అత్తాపూర్, గుడిమల్కాపూర్, నార్సింగ్, శంకర్‌పల్లి తదితర ప్రాంతాల్లో మొత్తం 11 బైకులు దొంగతనం చేశాడని విచారణలో తేలింది. దొంగతనం చేసిన బైకులను సంబంధించిన ఒకే కంపెనీ, కలర్, మోడళ్లు గల ఇతర బైకుల నెంబర్‌ ప్లేట్, చాసిస్‌ నెంబర్లను ఫొటోలు తీసి ఆర్టీఏ వ్యాలెట్‌ ద్వారా డూప్లికేట్‌ ఆర్‌సీని తయారు చేసేవాడని పోలీసులు తెలిపారు. దొంగతనం చేసిన బైకులకు డూప్లికేట్‌ ఆర్‌సీ నెంబర్లను రాయించి తన స్నేహితుడు నాగరాజు ద్వారా బైకులను అమ్మించి సొమ్ము చేసుకునేవారని చెప్పారు. చాకచక్యంగా బైక్‌ దొంగతనాల కేసును చేధించిన శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్‌తో పాటుగా సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

కుమారుడితో గొడవపడి..

ఇద్దరు కూతుళ్లతో సహా తల్లి అదృశ్యం

కేశంపేట, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కుటుంబ విషయంలో కుమారుడితో గొడవపడి ఇద్దరు కూతుళ్లతో సహా తల్లి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన కేశంపేట మండలం వేములనర్వ గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ నరహరి తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన దోల శేఖర్-సుజాత భార్యాభర్తలు. వీరికి ఆరుగురు సంతానం. ఇద్దరు కూతుళ్లు, నలుగురు కుమారులు. ఈనెల 2న(సోమవారం) రాత్రి కుటుంబ విషయంలో తల్లి సుజాత, పెద్ద కుమారుడు అభిలాష్‌ గొడవపడ్డారు. మరుసటి రోజు ఉదయం 8గంటల సమయంలో తల్లి సుజాత తన ఇద్దరు కూతుళ్లు గౌతమి(5), ప్రవళిక(2)లను తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. సాయంత్రానికి తిరిగి రాకపోవడంతో భర్త శేఖర్‌ ఫోన్‌ చేయగా హైదరాబాద్‌లోని లంగర్‌హౌజ్‌లో గల తన చెల్లెలు ఇంట్లో ఉన్నానని చెప్పి ఫోన్‌ స్విచ్ఛాఫ్‌ చేసింది. ఆ తర్వాత శేఖర్‌ సుజాత చెల్లెలితో పాటు తెలిసిన వారు, బంధువుల వద్ద ఆరా తీయగా వారి ఆచూకీ దొరకలేదు. దాంతో శనివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అయితే, సుజాత తెల్లని రంగులో ఉండి, 5ఫీట్ల ఎత్తు కలిగి ఉంటుందని, ఇంట్లో నుంచి వెళ్లే సమయంలో ఆకుపచ్చని చీర, జాకెట్‌ ధరించి ఉందని పోలీసులు తెలిపారు.


మల్లు రవిని సన్మానిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రంలో సామాజిక న్యాయం

కల్వకుర్తి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్‌ రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్‌ ప్రజా ప్రభుత్వం సామాజిక న్యాయంతో పాలన సాగిస్తుందని నాగర్‌కర్నూల్‌ పార్లమెంట్‌ సభ్యుడు డాక్టర్‌ మల్లు రవి అన్నారు. దేశంలో మరేరాష్ట్రంలో లేని విధంగా మంత్రి వర్గంలో సామాజిక న్యాయం పాటించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కల్వకుర్తి మండలంలో శనివారం రవి పర్యటించారు. డీసీసీబీ వైస్‌ చైర్మన్‌ మాలిక్‌పల్లి విష్ణువర్ధన్‌ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తెలిసిన సందర్భంగా కల్వకుర్తికి వచ్చిన మల్లు రవికి కాంగ్రెస్‌ నాయకులు ఘనస్వాగతం పలికారు. డీసీసీ అధ్యక్షుడు వంశీచంద్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్, ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ భాస్కర్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్‌ ఆధ్వర్యంలో పూల మాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. మల్లు రవి మాట్లాడుతూ సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని ఉద్ఘాటించారు. సామాన్య కార్యకర్తకు సైతం కాంగ్రెస్‌లో సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేద కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని, సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. పీసీసీ కార్యదర్శి సభ్యుడు మదుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌ రెడ్డి, కాంగ్రెస్‌ మండలాధ్యక్షులు బీక్యానాయక్, పీఏసీఎస్‌ డైరెక్టర్‌ వెంకటేష్, కాంగ్రెస్‌ జిల్లా, మండల నాయకులు లక్‌పతినాయక్, చందోజీ, జహంగీర్‌అలీ, మల్లేశ్‌ గౌడ్, రాంచందర్‌ నాయక్, సత్యం యాదవ్, తదితరులు ఉన్నారు.

ముదిరాజ్‌ భవన్‌ నిర్మాణానికి నిధులిస్తాం


ఎమ్మెల్యే రంగారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

మంచాల, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌ భవన్‌ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. ఈమేరకు ఆరుట్ల సర్పంచ్‌ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్‌ శనివారం స్థానిక ముదిరాజ్‌ సంఘం ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రంగారెడ్డిని తుర్కయాంజాల్‌ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో మత్స్యకార భవనం అసంపూర్తిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై రంగారెడ్డి స్పందిస్తూ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయిస్తానని ప్రకటించారు. మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ ఎల్లేష్, గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, బాష, సికిందర్‌రెడ్డి, తలారి కృష్ణ, తవిటి యాదగిరి, గిరిప్రసాద్, నూకం లక్ష్మయ్య, అంజయ్య, నాగేష్, దర్శన్, రాఘవ నాగరాజు, శ్రీనివాస్‌ తదితరులున్నారు.

మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దపీట


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఏనుగు జంగారెడ్డి, కృష్ణానాయక్, బొక్క జంగారెడ్డి

కందుకూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మారుమూల గ్రామాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్‌ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్‌ ఎస్‌.కృష్ణానాయక్, మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. మండలంలోని నేదునూరు ఉన్నత పాఠశాల వరకు రూ.40లక్షల ఎస్‌డీఎఫ్‌ నిధులతో చేపట్టిన పనులకు శనివారం మాజీ వైస్‌ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డితో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్‌ చొరవతో నేదునూరు పాఠశాల వరకు రోడ్డు వేయడంతో పాటు ఆదర్శ పాఠశాల వరకు రూ.10లక్షల నిధులతో త్వరలో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌ మండల కో-ఆర్డినేటర్‌ అప్లాలోర్స్, ఏఎంసీ డైరెక్టర్‌ పుష్పదర్శన్, యూత్‌ కాంగ్రెస్‌ పట్టణాధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, ఇంద్రకంటి రాజేష్‌గౌడ్, కప్పాటి, పాండురంగారెడ్డి, బి.సురేష్, తదితరులున్నారు.

మాలలు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి

షాద్‌నగర్, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మాలలు ఐక్యపోరాటానికి సిద్ధం కావాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మహేష్‌ పిలుపునిచ్చారు. శనివారం షాద్‌నగర్‌ పట్టణంలోని బ్లాక్‌ ఆఫీస్‌ అంబేడ్కర్‌ విగ్రహం వద్ద పల్లెకు మాలల చైతన్య యాత్ర కరపత్రం విడుదల చేశారు. ప్రతీగ్రామంలో మాలలను చైతన్యం చేసేందుకు కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నర్సింహులు, శేఖర్, ఆశోక్, జగన్‌ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న నాయకులు

కౌలు రైతుకు ఏదీ భరోసా?

(మూడో పేజీ తరువాయి)

రూ.15 వేలు అందజేస్తామని మాటలు ప్రకటనలే పరిమితమయ్యాయి. గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం కూడా కౌలు రైతులను, కూలీలను విస్మరించింది. కాంగ్రెస్‌ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా కౌలు రైతుల హామీని పట్టించుకోవడం లేదు.

ముందస్తుగానే కౌలు సొమ్ము..

కౌలు రైతులు ఆరుగాలం శ్రమించి చెమటోడ్చి పంటలు పండించినా కష్టమంతా కౌలు కింద పట్టాదారులకే చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల సోకి పంటలు దెబ్బతిన్నా పట్టాదారులకు కౌలు చెల్లించాల్సిందే. జిల్లాలో కొన్నిచోట్ల ముందుగానే సొమ్ము చెల్లించిన వారికే పట్టా భూములు కౌలుకు ఇస్తున్నారు. విత్తనాలు, ఎరువుల ధరలతో పాటు ట్రాక్టర్లతో దున్నడం, హార్వెస్టర్‌ కిరాయి, కలుపుతీత, పరిగిన్నా వేసేందుకు కూలీ ధరలు పెరగడంతో పెట్టుబడులు అధికమయ్యాయి. పంట నష్టపోతే ప్రభుత్వం ఇచ్చే పరిహారం పట్టాదారులకే ఇస్తారు. బ్యాంకులో పంట రుణాలు, ఇతర సబ్సిడీ పథకాలు వారికే అందుతాయి. దీంతో కౌలు రైతులకు చెమట చుక్కలు తప్ప ఏమి మిగలడం లేదు. అప్పులపాలై కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు భరోసా అందజేయాలని కౌలు రైతులు కోరుతున్నారు.

అమలు కాని కౌలు చట్టం

2011లో అప్పటి కాంగ్రెస్‌ ప్రభుత్వం కౌలు రైతుల చట్టాన్ని తీసుకొచ్చింది. భూమి కౌలుకు తీసుకుని పంటలు సాగు చేసుకునే రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు, సబ్సిడీ విత్తనాలు ఎరువులు ఇవ్వడంతో పాటు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయినా కౌలు రైతుకే పరిహారం అదే విధంగా చట్టాన్ని రూపొందించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 23,845 మంది కౌలు రైతులను గుర్తించి కార్డులను పంపిణీ చేసేందుకు లక్ష్యంగా పెట్టుకోగా 2013-14 సంవత్సరంలో 133 మందికి జారీ చేశారు. 2015-16లో కేవలం ఏడుగురికి మాత్రమే జారీ చేశారు. గుర్తింపు కార్డులు ఇచ్చినా బ్యాంకర్లు రుణాలు ఇవ్వడానికి ముందుకు రాలేదు. భూమిని కౌలుకు ఇచ్చిన రైతు నిరభ్యంతరపత్రం ఇస్తేనే రుణం మంజూరు చేస్తామన్నారు. దీంతో పలు యజమానులు సంతకం చేసేందుకు వెనుకంజ వేశారు. దీంతో కౌలుదారు పరిస్థితి గాలిలో దీపంలా మారింది. ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ అనేక పథకాలను రూపొందించినప్పటికీ అవి కౌలు రైతుల దరి చేరడం లేదు.

కౌలు రైతులను ఆదుకోవాలి



కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి. కౌలు రైతులకు పెట్టుబడి సాయం ఈ వానాకాలం సీజన్‌ నుంచే అందివ్వాలి. కౌలు రైతులకు సత్వరం గుర్తింపు కార్డులు మంజూరు చేసి పంట రుణాలు అందేలా చూడాలి. గతంలో కూడా కాంగ్రెస్‌ ప్రభుత్వం కౌలు రైతు చట్టం తీసుకువచ్చినా అది అమలు కాలేదు. పట్టా రైతులకు వర్తించినట్లు కౌలు రైతులకు కూడా అన్ని పథకాలను వర్తింపచేయాలి.

- బేగరి నర్సింహులు, కౌలు రైతు, చేవెళ్ల

అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్‌ జెండాలు ఎగురవేయాలి

మొయినాబాద్‌ రూరల్, జూన్14(ఆంధ్రజ్యోతి): వచ్చేనెల 7న ఎమ్మార్పీఎస్‌ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రతీ గ్రామంలో ఎమ్మార్పీఎస్‌ జెండాలు ఎగురవేయా లని ఎమ్మార్పీఎస్‌ మండలాధ్యక్షుడు కొండిగారి మహేందర్‌ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్‌ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీ లోపు అన్నిగ్రామాల్లో జెండాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.

సీఎంను కలిసిన రేవంత్‌ మిత్రమండలి నాయకులు



ఆమనగల్లు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డిని శనివారం రేవంత్‌ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్‌అలీ, ఉపాధ్యక్షుడు లింగల్లి ఆనంద్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి

కల్వకుర్తి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత అన్నిరంగాల్లో రాణించాలని, స్వశక్తితో ఎదగాలని అంబేద్కర్‌ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్‌ నాయక్‌ పిలుపు నిచ్చారు. కల్వకుర్తి మండలం సౌరాబ్‌పూర్‌లో మోనికా-మహేశ్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి పథకాన్ని శనివారం దశరథ్‌ నాయక్‌ ప్రారంభించారు. మాజీ ఎంపీపీ సువాలి పంతానాయక్, మాజీ ఎంపీటీసీ ప్రియా రమేశ్, లాయక్‌అలీ, బాబా, శంకర్, జగన్, అంజద్, నరేశ్, జంగయ్య, రమేశ్, గోపాల్, కుమార్, లక్ష్మణ్‌ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌ నాయకుడివి చిల్లర వేషాలు'

కేశంపేట, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చింతకుంటపల్లి బీఆర్‌ఎస్‌ నాయకుడు పోచమోని రమేష్‌ యాదవ్‌ చిల్లర వేషాలు మానుకోవాలని కాంగ్రెస్‌ పార్టీ కేశంపేట మండలాధ్యక్షుడు వీరేశ్‌ హెచ్చరించారు. మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్‌ యెన్నం శ్రీధర్‌రెడ్డి నివాసంలో శనివారం నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చింతకుంటపల్లి రెవెన్యూ పరిధి సర్వేనెంబర్‌ 98లో రైతులు ప్రభుత్వ భూమిలో పెన్సింగ్‌ వేస్తే.. బీఆర్‌ఎస్‌ నాయకుడు రమేష్, కాంగ్రెస్‌ నాయకులు భూకబ్జా చేశారని ఆరోపించి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడని, ఈ విషయం వార్త పత్రికల్లో ప్రచురితమయ్యిందని తెలిపారు. అయితే, ఈ కాంగ్రెస్‌ నాయకుడు కబ్జా చేశారో రమేష్‌ చెప్పాలని డిమాండ్‌ చేశారు. చేపట్టే పేరు చెప్పకుని చెరువులో మట్టి అమ్ముకున్న నదరు బీఆర్‌ఎస్‌ నాయకుడికి కాంగ్రెస్‌ నాయకులను విమర్శించే స్థాయి లేదని తెలుసుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్‌ పార్టీ మీద బట్ట కాల్చి వేస్తేమంటే ఊరుకునేది లేదన్నారు. సురేష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లేష్‌ యాదవ్, శ్రీధర్‌రెడ్డి, హరీశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్, నరేందర్‌ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంసీ కమిటీ సేవలు అభినందనీయం

మంచాల, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందిస్తున్న ఎస్‌ఎంసీ సభ్యులకు ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎస్‌.గిరిధర్, సుప్రియల ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో ఎస్‌ఎంసీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ఫెడరేషన్‌ స్కూల్‌గా రూపాంతరం చెందించే క్రమంలో ఆరుట్లను మోడల్‌గా ఎంచుకున్నారన్నారు. 20 మంది సభ్యులతో పాఠశాల అభివృద్ధి కమిటీని ఎన్నుకుని విస్తృత సేవలు వినియోగించుకోవడం జరిగిందని, సభ్యులు గ్రామంతో పాటు సమీప పంచాయతీల్లో ఇంటింటికీ తిరుగుతూ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు.

కాంగ్రెస్‌ ప్రభుత్వంలో అందరికీ సంక్షేమం

కేశంపేట, జూన్ 14(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరికీ సంక్షేమానికి కృషి చేస్తుందని షాద్‌నగర్‌ ఏఎంసీ డైరెక్టర్‌ భాస్కర్‌గౌడ్‌ అన్నారు. మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో అంబేడ్కర్‌ యువజన సంఘం భవనం స్లాబ్‌ పనులను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సర్కార్‌ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీతో రైతులకు మేలు చేశారని, ఇందిరమ్మ ఇళ్లతో పేదోడి కళ్లలో ఆనందం చూస్తున్నామని తెలిపారు. యువత స్వయం ఉపాధి పొందే విధంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.

విద్యుత్‌ సరఫరాలో నేడు అంతరాయం

శంషాబాద్‌ రూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): 11 కేవీ విద్యుత్‌ లైన్‌ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ పేట్లసామి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. శంషాబాద్‌ మండలంలోని చిన్నగోల్కొండ ఇండస్ట్రియల్‌ ఫీడర్‌ మరమ్మతు పనులు, ట్రీ కటింగ్‌ కారణంగా సంఘీగూడ పీడర్‌ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు సంఘీగూడ, పోచారం, తొండుపల్లి, పెద్దగోల్కొండ, బహదూర్‌గూడ, లక్ష్మీతండాల్లో విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

వికసిత్‌ భారత్‌ లక్ష్యంగా మోదీ పాలన

తలకొండపల్లి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): వికసిత్‌ భారత్‌ లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్‌ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్‌ అన్నారు. 11 ఏళ్ల మోదీ పాలనలో భారత్‌ అన్ని రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం మోదీ 11 ఏళ్ల పరిపాలనపై బీజేపీ మండల కార్యకర్తల కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలాధ్యక్షుడు తిరుమణి రఘునాథ్‌ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దుర్గాప్రసాద్‌ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రధాని మోదీ పాలనలో సాధించిన ప్రగతిని శాఖలవారీగా నాయకులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తీసుకుపోవాలని దుర్గాప్రసాద్‌ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని దుర్గాప్రసాద్‌ ఆరోపించారు. జిల్లా, మండల నాయకులు శ్రీనివాసాచారి, బక్కి కుమార్, పాండు ప్రసాద్, నీలకంఠ పాండు, అనిల్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్, ప్రసాద్, జంగన్న, యాదయ్య, హరి, సుదర్శన్‌ పాల్గొన్నారు.


బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న దుర్గాప్రసాద్